
# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

గురువారం

02 ఏప్రిల్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-







# రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న హోంశాఖ సహాయమంత్రి**

- అమరావతికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడమే బిల్లు ప్రధాన ఉద్దేశం..
- ఆంధ్రప్రదేశ్ అధికారిక రాజధానిగా అమరావతి ఖరారు ..
- చట్టంలోని సెక్షన్ 5(2) కు సవరణ కోరుతూ తీర్మానం ఆమోదం..
- రాష్ట్రపతి సంతకం చేసిన వెంటనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల..

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ రోజు లోక్‌సభలో ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026 ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర హోంశాఖ ఇప్పటికే స్పీకర్ కార్యాలయానికి సమాచారం అందించింది. రాష్ట్ర విభజన తర్వాత నెలకొన్న రాజధాని సందిగ్ధతకు ముగింపు పలికేలా, అమరావతికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. విభజన చట్టంలోని సెక్షన్ 5ను సవరించడం ద్వారా అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక రాజధానిగా ఖరారు చేస్తూ కేంద్ర హోం శాఖ లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టనుంది. గత కొంతకాలంగా రాజధాని విషయంలో కొనసాగుతున్న న్యాయపరమైన చిక్కులు, రాజకీయ సందిగ్ధతలకు

- మిగతా 2వ పేజీలో





## స్వర్ణాంధ్ర కోసం 6 సూత్రాలతో ముందుకెళ్తున్నాం

**రాజధాని అమరావతిని ఎవరూ ఏం చేయలేరు**

**వైసీపీ మూడు ముక్కలాట ఆడిందన్న చంద్రబాబు**

స్వర్ణాంధ్ర అభివృద్ధి కోసం ఆరు సూత్రాలతో ముందుకు వెళ్తున్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా నెల్లూరు జిల్లా ఉదయగిరి జిల్లాలోని వింజమూరులో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీపై మండిపడ్డారు.. గత ఐదేళ్లు అరాచక, విధ్వంస పాలన సాగిందని ధ్వజమెత్తారు.


- మిగతా 2వ పేజీలో



## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు తమతో టచ్‌లో ఉన్నారని, సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు ప్రకటిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, అసెంబ్లీలో సమయం అంతా అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం తిట్లు, విమర్శలు చేసుకోవడానికే సరిపోయిందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను శ్రీరాముడిని, కేసీఆర్ రావణుడు అని చెబుతున్నారని, కానీ శకుని ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. తాను బర్బరీకుడిని అని ముఖ్యమంత్రి చెప్పుకుంటుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో మావోయిస్టులు కూడా తమ పార్టీలోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారిది, తమది ఒకే అజెండా అని తెలిపారు. పార్టీ ఆవిర్భావానికి ముందు ఉమాభారతి సహా ఇతర

- మిగతా 2వ పేజీలో



## అస్సాంలో మూడోసారి.. మేమే!

**కాంగ్రెస్ యువరాజుకు వందోసారి ఓటమి తథ్యం**

**అస్సాం ఎన్నికల ప్రచారంలో తేల్చిచెప్పిన ప్రధాని మోదీ**

గువాహటి: అస్సాంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చొరబాటుదార్ల రక్షణ కోసం చట్టం తీసుకొస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ కుట్రలను సాగనిచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆయన బుధవారం అస్సాంలో

- మిగతా 2వ పేజీలో

## వారిద్దరినీ ఓడిస్తేనే కేరళకు మంచి రోజులు

- త్రివేండ్రం కమ్యూనిస్టు, ఢిల్లీ కమ్యూనలిస్టు
- కేరళ సీఎం విజయన్, ప్రధాని మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- లెఫ్ట్ ఫ్రంట్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే..
- కేరళలో రేవంత్ ఎన్నికల ప్రచారం
- సీఎంవ్యాఖ్యలను తప్పుబట్టిన కూనంనేని

హైదరాబాద్: కేరళలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్)కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీ కమ్యూనలిస్టు ప్రధాని నరేంద్ర మోదీ, తివేంద్రం కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఓడగొడితేనే కేరళకు మంచి రోజులు వస్తాయన్నారు. మోదీవిజయన్‌లవి విభిన్న భావజాలాలైనా,

- మిగతా 2వ పేజీలో





# దాడులు ఉధృతం

- కువైట్ విమానాశ్రయంపైకి ఇరాన్ డ్రోన్లు
- చమురు ట్యాంక్ పేలి భారీగా మంటలు
- ఖతర్‌లో చమురు నౌకపైనా దాడులు
- యూఏఈలో భారతీయునికి గాయాలు
- ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- టెహ్రాన్‌లో ఫెంటానిల్ ఫ్యాక్టరీపై దాడి

దుబాయ్/వాషింగ్టన్: పశ్చిమాసియాలో ఇజ్రాయెల్అమెరికా, ఇరాన్ నడుమ యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతూనే ఉంది. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇరాన్ బుధవారం దాడులకు దిగింది. అక్కడి ఇంధన నిల్వ ట్యాంకులనే లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు ప్రయోగించింది. ఒక ట్యాంక్ పేలిపోయి విమానాశ్రయంలో భారీగా మంటలు చెలరేగినట్టు కువైట్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. ఖతర్ తీర సమీపంలో ఆ దేశానికి చెందిన ఓ చమురు నౌకపై కూడా ఇరాన్ క్రూయిజ్ క్షిపణితో దాడి చేసింది.



## 1100 కోట్లు గంగలో పోసినట్టేనా..?

- అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ సంచలన లెక్కలు..!
- అమరావతి టవర్ల వ్యయంపై జగన్ సంచలన ఆరోపణలు
- రూ.1100 కోట్ల తాత్కాలిక భవనాలపై విమర్శలు
- చదరపు అడుగు ఖర్చుపై గణాంకాలతో ప్రశ్నించిన జగన్

- 2లో

## త్వరలో యుద్ధానికి తెర.. లేదు వినాశనమే!

**ట్రంప్ పూటకో మాట నాటోకు గుడ్‌బై అంటూ సంకేతాలు**

దుబాయ్: ఇరాన్‌పై దాడులకు తెర దించే విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశారు. రెండు మూడు వారాల్లో పోరుకు పూర్తిస్థాయిలో స్వస్తి పలుకుతానని మంగళవారం ఆయన ప్రకటించారు. నాటో కూటమి నుంచి అమెరికా వైదొలిగే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. "ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయబోదనని నమ్మకం కలిగిన

- 2లో



**ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగు**

**హనుమాన్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేద్దాం.**



యువజన సంఘాల నాయకులు, హనుమాన్ దీక్ష స్వాముల భాగ్యస్వామ్యంతో జరిగే ఈ మహోత్సవంలో క్రమశిక్షణ పాటించి, "జైశ్రీరామ్" నినాదాలతో సంబరాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవాలని. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా మతసామరస్యంతో ఊరేగింపు జరుపుకోవాలని హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని తెలిపారు

**సామాజికవేత్త, కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు**

**కపిల్ కుమార్ అగర్వాల్**

## హనుమాన్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేద్దాం



సంస్థాన్ గ్రామ ప్రజలు, యువజన సంఘాల నాయకులు, హనుమాన్ దీక్ష స్వాముల భాగ్యస్వామ్యంతో జరిగే ఈ మహోత్సవంలో క్రమశిక్షణ పాటించి, "జైశ్రీరామ్" నినాదాలతో సంబరాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవాలని. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా మతసామరస్యంతో ఊరేగింపు జరుపుకోవాలని హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని తెలిపారు

**హనుమాన్ విగ్రహ దాత, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

## ఫోన్ పక్కలో పెట్టి పడుకుంటే ప్రమాదం... వన్ ప్లస్ ఫోన్ పేలి.. తృటిలో తప్పిన ప్రమాదం.!



మనసురాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

మనసురాబాద్ సెవెన్ కాలనీ జేఏసీ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త కత్తుల రాంబాబు రాత్రి వన్ ప్లస్ ఫోన్ పక్కనే పెట్టుకొని పడుకున్నాడు అది ఒక్కసారిగా రాత్రి ఫోన్ పేలిపోయి తృటిలో తప్పిన ప్రమాదం బెడ్ రూమ్ దగ్ధం కావడం జరిగింది

## 7 కాలనీ జేఏసీ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త కత్తుల రాంబాబు



ఫోన్ పక్కన పెట్టుకొని పడుకోవడం వల్ల రేడియేషన్ ప్రభావంతో మెదడు, కణాలపై ఒత్తిడి నిద్రలేమి, మెదడు, కణాల నష్టం మరియు క్యాన్సర్ వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది అన్నారు. ఫోన్ స్క్రీన్ నుండి వెలుపడే నీలి క్రాంతి నిద్రను తగ్గించి నిద్ర నాణ్యతను దెబ్బతీస్తుంది నిరంతరం ఫోన్ పక్కన ఉంచుకోవడం వల్ల కనితి పెరిగే ప్రమాదం ఉందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి అన్నారు. నేను అలిసిపోయి పొరపాటున ఫోన్ పక్కన పెట్టుకొని పడుకోవడం వల్లనే ప్రమాదం జరిగింది అని అన్నారు

## రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఈ సవరణతో శాశ్వతంగా తెరపడనుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు ద్వారా ్రాజ=ణా పరిధిలోని ప్రాంతమంతా అమరావతిగా గుర్తించబడుతుంది. ఇవాళ ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగే కేంద్ర కేబినెట్ భేటీలో ఈ సవరణ బిల్లుకు అధికారికంగా ఆమోదం తెలపనున్నారు. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. దీని ద్వారా ఏపీ రాజధాని అమరావతి హోదాపై ఉన్న న్యాయపరమైన, సాంకేతిక పరమైన చిక్కులు తొలగిపోయి.. కేంద్రం నుంచి అందే నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు మార్గం సుగమం కానుంది. ఏపీ రాజకీయాల్లో, రాష్ట్ర అభివృద్ధిలో ఈ బిల్లు అత్యంత కీలకం కానుంది. గత కొన్నేళ్లుగా అమరావతి రాజధాని విషయంలో కొనసాగుతున్న ఉత్కంఠకు ఈ పార్లమెంటు బిల్లుతో ఒక స్పష్టత రానుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేయడంతో ఏపీ ప్రజలు, అమరావతి రైతులు ఈ పరిణామంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. 2014 విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉంటుందని చెప్పారు. అమరావతి అనే పేరును స్పష్టంగా పొందుపరచలేదు. గత ప్రభుత్వ హయాంలో తలెత్తిన 3 రాజధానుల గందరగోళం భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే, విభజన చట్టంలోనే అమరావతి పేరు ఉండాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం సెక్షన్ 5(2) కు సవరణ కోరుతూ తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఆమోదించింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర హోం శాఖకు పంపించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. సాధారణంగా ఇటువంటి అంశాలపై నిర్ణయం తీసుకోవడానికి చాలా సమయం పడుతుంది. అయితేడ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సమన్వయం కారణంగా ఈ ప్రక్రియ వేగంగా జరిగింది. కేంద్ర కేబినెట్ ఈ ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలిపిన తర్వాత, దీనిని ఒక సవరణ బిల్లు రూపంలో పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. మొదట లోక్‌సభ, తర్వాత రాజ్యసభ ఈ బిల్లును ఆమోదిస్తాయి.

పార్లమెంట్ ఆమోదించిన తర్వాత 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు అధికారికంగా చేరుతుంది. దీనివల్ల అమరావతికి చట్టబద్ధమైన హోదా లభిస్తుంది. ఈ చట్టపరమైన రక్షణ వల్ల భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, పార్లమెంట్ చట్టాన్ని మార్చకుండా రాజధానిని మార్చడం సాధ్యం కాదు. ఇది అమరావతి ప్రాంత రైతులకు, అక్కడ పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు, ప్రజలకు భరోసా కల్పిస్తుందనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఉంది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అమరావతిని రాష్ట్ర అధికారిక రాజధానిగా స్థిరపరుస్తూ, దానికి చట్టబద్ధత కల్పించే లక్ష్యంతో ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లును రేపు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. మొదట లోక్‌సభ, తర్వాత రాజ్యసభలో ఆమోదం అనంతరం ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

పెద్దలను కలిసి ఆశీర్వాదం తీసుకుంటానని కవిత తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాటం చేస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు దక్కకుండా జీవోల పేరుతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 40 లక్షల కుటుంబాలలోని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, ప్రభుత్వం మాత్రం వారికి న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమం పెట్టుకుందని ఆరోపించారు. 15 లక్షల రేషన్ కార్డులు తీసివేయాలని చూస్తోందని మండిపడ్డారు.

# బాక్సింగ్ అంటే ప్రాణం.. రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన కార్తీక్ సాగర్

**జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాలంటే అడ్డొస్తున్న పేదరికం.!**

**షేక్ పెట్ క్లబ్ లో రాణిస్తున్న కార్తిక్ సాగర్**

**సంవత్సరంలోనే జాతీయస్థాయి పోటీలకు అర్హత**

**కార్తీక్ సాగర్ కు అండగా నిలుద్దాం.! కార్తీక్ సాగర్ శక్తిని ప్రపంచానికి చాటుదాం.!**



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

కార్తీక్ సాగర్ అతడికి బాక్సింగ్ అంటే ప్రాణం అటు చదువుతోపాటు ఇటు బాక్సింగ్ పై దృష్టి పెట్టి ఏకంగా రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించి. జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు ఏడాది సాధన తోనే జాతీయస్థాయికి ఎదగటం పట్ల క్లబ్ సభ్యులు హర్షిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరింతగా శిక్షణ పొంది రాణించేందుకు అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి అందుకు సహకరించడం లేదు.. దాంతో అతను తనకు ఎవరైనా చేయూతనందించి ప్రోత్సహిస్తే వారి పేరును నిలపడంతో పాటు తన లక్ష్యాన్ని చేరుకుంటానని కోరుతున్నాడు. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, గాలిపూర్ గ్రామానికి చెందిన శ్రీను సాగర్- వసంత దంపతులు బతుకుదెరువు నిమిత్తం నగరానికి వలస వచ్చి మణికొండ డివిజన్ పరిధిలో ఎన్ ఆర్ బి జీ స్కూల్ లైన్ లో" చిన్న గుడిసెలో" నివాసం అంటూ ఉన్నారు. శ్రీను సాగర్ మేస్త్రి పని చేస్తుండగా వసంత హౌస్ కీపింగ్ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు.




### చదువుతోపాటు బాక్సింగ్ సాధన

కార్తీక్ సాగర్ రాయదుర్గంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 9వ తరగతి పూర్తి చేశాడు అతనికి చిన్నప్పటినుంచి బాక్సింగ్ పై ఆసక్తి ఉండేది గత సంవత్సరం షేక్పేట్ లో బాక్సింగ్ నేర్పిస్తారని తెలియడంతో అక్కడ చేరాడు. బాక్సింగ్ డ్రెస్ కొనే స్తోమత లేక ఇతరుల వద్ద పాతవి అడుక్కొని వేసుకున్నాడు బాక్సింగ్ నేర్చుకునేందుకు అవసరమైన గ్లౌస్ లు కొనే స్తోమత లేక పోవడంతో అక్కడికి వచ్చే బాక్సర్లే వాటిని కొనుగోలు చేసి ఇచ్చేవారు

### జాతీయ పోటీలకు ఎన్నికైన కార్తిక్ సాగర్

అండర్ 70 జూనియర్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలో రంగారెడ్డి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించిన కార్తీక్ సాగర్ ఏకంగా బంగారు పతకాన్ని సాధించాడు. దీంతో అతడిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఏప్రిల్ 4 నుండి 11 వరకు మహారాష్ట్రలోని నాగపూర్ లో జరుగుతున్న పోటీల్లో పాల్గొంటున్నాడు, ఒక్క సంవత్సరం సాధన తోనే ఏకంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో అతని కోచ్, క్లబ్ సభ్యులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. అతడిని మరింతగా ప్రోత్సహిస్తే దేశానికి మంచి బాక్సర్ గా తయారవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు

### కార్తీక్ సాగర్ కు అండగా కలుద్దాం.! తన శక్తిని ప్రపంచానికి చాటుదాం.!

జాతీయ పోటీలకు వెళ్లేందుకు డబ్బులు లేకపోవడంతో షేక్పేట్ క్లబ్ కోచ్ శివకుమార్, వినేష్ బాబు, రైల్ టికెట్లను బుక్ చేయించి ఇచ్చారు దాతలు ముందుకు రావాలని కోచ్ శివకుమార్ కోరుతున్నారు

# రాయదుర్గం సగర సంఘం మహిళ సభ్యులు, తెలంగాణ సగర సంఘం జాయింట్ సెక్రెటరీ ఆస్కానీ గాయత్రి సగర

**- కార్తీక్ సాగర్ తల్లి వసంత... ఫోన్ పే 9014191499 నెంబర్ కు ఆర్థిక సహాయం అందించండి**



**కిక్ బాక్సింగ్ పోటీలకు జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు వెళుతున్న కార్తీక్ సాగర్ కు 500 రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఆస్కానీ గాయత్రి సగర వారు మాట్లాడుతూ క్షత్రియులం మేము ఏకం అవుతాం మా సగర బిడ్డ ప్రతిభను ప్రపంచానికి చాటుతామని తెలిపారు సగర క్రీడా ప్రతిభ కలిగిన కార్తీక్ సాగర్ కు క్రీడలను అభిమానించే ప్రతి సగరుడు వీలైనంత హార్దిక సహాయానికి ముందుకు రావాలని తెలిపారు**

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో అపూర్వ స్పందన

## - 89 కేసుల్లో విజయవంతంగా రాజీ మరియు 712 కేసుల్లో అడిషనల్ రాజీ మాన

**యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 81 కేసుల్లో పరిష్కారం**

**అంకిత భావంతో సక్సెస్ చేసిన జిల్లా పోలీసు అధికారులకు**

**జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ప్రశంసలు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా జాతీయ మెగా అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదైన చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ పడడానికి అవకాశం ఉన్నటువంటి 89 ఐపిసి- బిఎన్ఎస్ కేసులలో ఇరువర్గాలను రాజీ కుదిరించడం జరిగింది. 7 12 ఐపిసి- బి ఎం ఎస్ /కేసులలో 12 61 ఈ -పెట్టి 21 డిడి కేసులలో అడ్మిషన్ జరిమానా విధించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2083 కేసులు జాతీయ మెగా అదాలత్ తో పరిష్కరించబడ్డాయి అని తెలిపారు. సైబర్ నేరాలకు సంబంధించి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 1 సైబర్ క్రైమ్ కేసుల్లో 2500/ ఎఫ్ ఆర్ ఐ లేకుండా ఒక్క కేసులో 11000 రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు పించేందుకు కోర్టు నుండి అనుమతి పొందడం జరిగింది అన్నారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసి తప్పులను సరిదిద్దుకోవాలని ఒక మంచి అవకాశం అని. అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకూడదని అన్నారు. "రాజీమార్గమే" రాజమార్గమని" రాజీ పడటం ద్వారా ఇరువర్గాలు సమఉజ్జీలు ఉంటారని రాజీ కుదుర్చుకోకపోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో ఇరువర్గాలు రాజీ పడవచ్చు అన్నారు






# : మీ వాహనానికి 15 ఏళ్లు దాటాయా.? ఇలా చేయకుంటే అడ్డంగా బుక్కైనట్లే..

మీ వాహనం రిజిస్ట్రేషన్ గడువు ముగిసిందా? తెలంగాణలో 15 ఏళ్లు దాటిన పాత వాహనాల ఆర్‌సీని ఎలా పునరుద్ధరించుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారా? అయితే ఈ స్టోరీ మీకోసమే. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ నుంచి ఆర్‌టీఓ ఆఫీసులో జరిగే తనిఖీల వరకు పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన తర్వాత వాటిని రోడ్లపై నడపడం చట్టరీత్యా నేరం. మీ వాహనం కొని 15 ఏళ్లు పూర్తయిందా.? అయితే ఆర్‌సీ గడువు ముగియక ముందే పునరుద్ధరణ చేసుకోవడం తప్పనిసరి. గడువు దాటిన వాహనాలను రోడ్లపై నడపడం వల్ల భారీ జరిమానాలు పడటమే కాకుండా, ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ క్లెయిమ్ పొందే అవకాశం కూడా ఉండదు. సాధారణంగా వ్యక్తిగత వాహనాల రిజిస్ట్రేషన్ 15 ఏళ్ల వరకు చెల్లుబాటు అవుతుంది. ఆ తర్వాత ప్రతి 5 ఏళ్లకు ఒకసారి దీనిని పునరుద్ధరించుకోవాలి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలి.? అవసరమైన డాక్యుమెంట్స్ ఏంటి.? గ్రీన్ టాక్స్ వివరాలు ఇలా..





## త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి ఘనంగా సన్మానించిన..కోలన్ శంకర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి పర్యటనలో భాగంగా బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర కోఆపరేట్ సెల్ కన్వీనర్. కోలన్ శంకర్ రెడ్డి నల్లు ఇంద్రసేన రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు వారి వెంట అందెల శ్రీరాములు ఉన్నారు



## అందెల శ్రీరాములు నివాసానికి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి పర్యటనలో భాగంగా బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి శ్రీరాములు తో కాసేపు ముచ్చటించి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ గంగాపురం వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు కోలను శంకర్ రెడ్డి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి కడారి జంగయ్య యాదవ్ వీరన్నగారి ధీరజ్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా మీడియా కన్వీనర్ మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మినీ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఓడ్డే లింగాపూర్ గ్రామం మినీ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యారాలు జె.శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వసతులు గురుకులాలకు అందిస్తుంది. ఎంతో శ్రద్ధతో బోధన స్టాప్ అందిస్తుంది. 11 మంది గురుకుల పరీక్షలు రాస్తే 11 సీట్లు మొదటి పేస్ లో రావడం చాలా సంతోషమని మాట్లాడారు. అనంతరం పిల్లలు ఆదివాసి గోండి, బంజారా జానపద సంప్రదాయ డాన్స్ తో అలరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ తిరుపతి, ఉప సర్పంచ్ లు శంకర్ నాయక్, సూర్య హౌసింగ్ ఎఈ దిలీప్ వివిధ గ్రామాల సెక్రటరీలు సాయి కృష్ణ, రాకేష్, వినోద్, నాయకులు ధరణిధర్ రావు, నాగుల మహేష్, లింగారెడ్డి, రచయిత గాయకుడు గంగాధర్ నాయక్, పిల్లల తల్లితండ్రులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## గ్యాస్ సిలిండర్ల దొంగ అరెస్ట్.....

మాదాపూర్ వార్త మిర్రర్ మిర్రర్ : మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థుడిని పోలీసులు అరెస్ట్ చేసి రూ.1.5 లక్షల విలువైన 31 కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ సీఐ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన సందీప్‌కుమార్ రెడ్డి (24), బాచుపల్లి సాయినగర్ నివాసి, ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి రాత్రి వేళల్లో హోటళ్లు, హాస్టళ్లను లక్ష్యంగా చేసుకొని గ్యాస్ సిలిండర్లు, ఇతర విలువైన వస్తువులను దొంగిలించి వాటిని విక్రయించి వచ్చిన డబ్బును బెట్టింగ్‌లో ఖర్చు చేస్తున్నాడు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజ్ సేకరించి ఎంఎస్‌సీడీ ఫేస్ రికగ్నిషన్ సాయంతో కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన పాత కేసుతో పోల్చి నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్, బాచుపల్లి, ఎస్.ఆర్.నగర్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లలో నమోదైన పలు కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలు తమ ఇళ్లను భద్రంగా తాళాలు వేసుకోవాలని, హోటల్, హాస్టల్ నిర్వాహకులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారంలో కృషి చేసిన మాదాపూర్ క్రైమ్ టీంను ఉన్నతాధికారులు అభినందించారు.

# పట్టుతప్పుతున్న పట్టణ ప్రణాళిక విభాగం.....

### శ్రీ రామ్ నగర్ లో అక్రమ నిర్మాణాల జోరు..

### రాఘవేంద్ర, రాజరాజేశ్వరీలో 6 నుండి 7 అంతస్తుల అక్రమ నిర్మాణాలు.....



కొండాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ ప్రాంతంలో అద్దెలు అధికం కావడం వల్ల గృహ నిర్మాణదారులు రెండు నుంచి మూడు అంతస్తుల పర్మిషన్ ఉన్నప్పటికీ ఆశకు పోయి పరిమితికి మించి 6 నుండి ఏడు ఫ్లోర్లు అదనపు అంతస్తుల నిర్మాణాలు చేస్తున్నారు . రాఘవేంద్ర , రాజరాజేశ్వరి ఏ. బి. సి. కాలనీలు మరియు శ్రీరామ్ నగర్ కాలనీ ఏ .బి .సి లో జోరుగా అక్రమ నిర్మాణాలు ఉదయిస్తూనే ఉన్నాయి. శ్రీరామ్నగర్ బి, బ్లాక్ ప్లాట్ నెంబర్ 332,331 మరియు 1015 ఆర్ అంతస్తులు బిల్డింగ్ నిర్మించడం జరిగింది . స్థానిక ప్రజలు సీనియర్ సిటిజన్లు ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు పట్టణ ప్రణాళిక విభాగం చర్యలు తీసుకోవడం తో విచ్చలవిడిగా నిర్మిస్తున్న భవనాల వల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లుతూ దుర్గంధం వెదజలుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలు, ప్రధానంగా ప్రజలు నీటి వినియోగం ఎక్కువ గా అవడం తో బోర్లు ఎండిపోయి ట్యాంకర్ ల పై ఆధారపడాల్సిన పరిస్థితిఉత్పన్నమయ్యింది .

పార్కింగ్ సౌకర్యం లేకుండా నిర్మిస్తున్న పట్టించుకొని జి హెచ్ ఎం సి అధికారులు, ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం చేయవలసిన డిప్యూటీ కమిషనర్ . అసిస్టెంట్ సిటీ ప్లానర్. టౌన్ ప్లానింగ్ విభాగం విధులలో భాగంగా పర్యవేక్షించకపోవడం వల్ల జిహెచ్ఎంసి ఆదాయానికి గండి పడుతుంది.

### డ్రైనేజ్ సమస్యలు ట్రాఫిక్ జామ్ ఉత్పన్నం కావడంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో లోపమా.......

100 నుండి 200 మరియు 300 గజాలలో పరిమితికి మించి అంతస్తుల మీద అంతస్తులు వేయడం వల రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాల వల్ల ఎమర్జెన్సీ సేవలను సకాలంలో అందుకోలేక పోతున్నామని స్థానిక వాసులు, ప్రజలు ఆందోళన ను వ్యక్తం చేశారు. మరో వైపు హాస్టల్ నిర్వాహకుల వల్ల నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నివాసితులు వినతి పత్రం లు సమర్పించారు. పరిమితికి మించిన అదనపు అంతస్తుల నిర్మాణాలు బిల్డర్ లకి లాభాలు కలిగిస్తాయి కాలనీ నివాసులు నీటికి మరియు డ్రైనేజీ సమస్యలు, ట్రాఫిక్ జామ్ సమస్యలకి గురవుతున్న విషయం గుర్తించి జి హెచ్ ఎం సి అధికారులు సిబ్బంది కదలి వాటిని కట్టడి చేయాలని స్థానిక నివాసులు సీనియర్ సిటిజన్స్ రిటైర్డ్ ఆఫీసర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# రామోజీపేటలో ఘనంగా హిందూ సమ్మేళనం...

### రాజకీయాలు, కులాలకు అతీతమైన ఐక్యతతోనే హిందువుల మనుగడ...

### సనాతన ధర్మ పరిరక్షణతోనే దేశ, ధర్మ, భవిష్యత్ భద్రం...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 1

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామోజీపేట గ్రామంలో మంగళవారం రాత్రి హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో భక్తి, ఆధ్యాత్మికత, దేశభక్తి త్రివేణి సంగమంలా హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గ్రామ హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామిజీ (శ్రీ సత్యానంద ఆశ్రమం) పాల్గొని తన అనుగ్రహ భాషణంతో భక్తులను ఆధ్యాత్మికంగా చైతన్యపరిచారు. సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులు, మతమార్పిడి ప్రయత్నాలు, వివిధ రకాల జిహాద్‌ల ద్వారా హిందూ సమాజాన్ని దెబ్బతీయాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో నివసించే ప్రతి ఒక్కరూ “వందే మాతరం”, “భారత్ మాతాకీ జయ్” అని గర్వంగా పలకాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆర్‌ఎస్‌ఎస్ జగిత్యాల జిల్లా కార్యవహ నాగరాజు మాట్లాడుతూ దేశభక్తి ప్రతి వ్యక్తిలో ఉండాల్సిన అత్యవసర గుణమని, దేశం కోసం త్యాగం చేసిన వీరుల చరిత్రను చదవాలని సూచించారు. హిందువుల, సనాతన ధర్మ పరిరరక్షణే ధ్యేయంగా డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవారు 1925 లో ఆర్.ఎస్.ఎస్ అనే సంఘాన్ని ప్రారంభించి శాఖా మాధ్యమంగా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణం చేస్తుందని, సంఘ వందేళ్ళ సందర్భంగా హిందువులందరూ హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు, గోపూజలు నిర్వహించబడ్డాయి. గోపూజ యొక్క ప్రాముఖ్యతను వివరించి, దాని ద్వారా లభించే ఆధ్యాత్మిక ఫలితాలను విశదీకరించారు. ఈ కార్యక్రమాలు భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. స్వామిజీ ని గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద నుండి మహిళలు, గ్రామ పెద్దలు, హనుమాన్ దీక్ష స్వాములు మంగళహారతులతో ఘనంగా స్వాగతించారు. అనంతరం శ్రీ రామాలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



స్వామిజీ తన సందేశంలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమని, వారిని గౌరవించడం ద్వారా సమాజంలో విలువలు నిలుస్తాయని తెలిపారు. సనాతన ధర్మం శాశ్వతమైందని, ప్రపంచంలో లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వేజనా సుఖినసంతు అని ఆచరణాత్మకత కేవలం సనాతన ధర్మంలోనే ఉన్నదని అన్నారు. ధర్మాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అని, కులాలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా ధర్మాన్ని రక్షించేవారికే ఓట్లు వేయాలని, హిందువులందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూసమ్మేళన సమితి అధ్యక్షులు అయిలేని రాజరెడ్డి, ప్రధానకార్యదర్శి గుర్రు గోనే మల్లారెడ్డి, కోశాధికారి దుగ్యాల రమాపతి రావు, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామియాదవ్, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, శ్రీరామాలయ చైర్మన్ కోల రాజు, హరీష్ రావు, లక్ష్మణరావు, గుజ్జుల మోహనరెడ్డి, గంగారెడ్డి, వాసరి స్రవంతి, ఇద్దం మల్లవ్వ, కుందూరి లావణ్య, లక్ష్మీ, కొంగరి సాయి కృష్ణ, హనుమాన్ దీక్ష స్వాములు, ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్, అనుమల్ల సత్యనారాయణ, రేవంత్, నాగరాజు, ప్రవీణ్, మహేష్, మల్లయ్య, మల్లారెడ్డి, రాజేందర్, సురేష్, రమేష్, శంకర్, శేఖర్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపురం డివిజన్ లో బీజేపీకి ఎదురు దెబ్బ

### -కెఎల్ఆర్, డిబిఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కమలం నేతలు

### - జిహెచ్ఎంసి లో పట్టుబిగిస్తున్న హస్తం నేతలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీజేపీ అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్, మాజీ వార్డు మెంబర్ రమేష్ గౌడ్, డివిజన్ జనరల్ సెక్రటరీ సుదర్శన్, ఎన్టీఆర్ నగర్ ఫేస్ 2 అధ్యక్షులు రవి సహా పలువురు కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు కె ఎల్ ఆర్ పాత వారిని గౌరవిస్తూ కొత్తగా పార్టీలో చేరిన వారికీ సముచిత స్థానం కల్పిస్తామని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు.వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే అఖండ విజయం సాధిస్తారని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.బీజేపీకి సరైన నాయకత్వం లేకపోవటం, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొత్తగా పార్టీలో చేరిన నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాపిడో డ్రైవర్ నిజాయితీ.... దొరికిన ఫోన్ పోలీసులకు అప్పగింత.....




మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రాపిడో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నారు. బుధవారం ఉదయం ఐకియా సమీపంలో రహదారిపై పడి ఉన్న ఒక మొబైల్ ఫోన్‌ను గుర్తించిన రాఘవేందర్ అనే రాపిడో డ్రైవర్, వెంటనే దానిని మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు అందజేశారు. అనంతరం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్ ఆ ఫోన్ యజమాని బాలమురళిని గుర్తించి, ఆయనను స్టేషన్‌కు పిలిపించి సురక్షితంగా ఫోన్‌ను అందజేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి ఫోన్‌ను అప్పగించిన రాఘవేందర్‌ను పోలీసులు ఈ సందర్భంగా అభినందించారు.



## గడ్డం చంద్రకళ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు డా!! గడ్డం రంజిత్ రెడ్డిమాతృమూర్తి గడ్డం చంద్రకళ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు &టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్ పందుల, వెంకటేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...


## రోడ్డు ప్రమాదంలో అంజన్న స్వాములకు గాయాలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 1

నిర్మల్ జిల్లా ఖానాపూర్ నుండి జగిత్యాల జిల్లా మాల్యాల మండలం కొండగట్టుకు పాదయాత్రగా వెళ్తున్న అంజన్న స్వాములను రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులో వెనుక నుంచి వచ్చిన పాల ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న రాయికల్ ఎస్సై సుధీర్ రావు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని, క్షతగాత్రులను ఆటోలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పాఠశాలల్లో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలి..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 01

అన్ని పాఠశాలల్లో సాంస్కృతిక ఉత్సవాలు, కళా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని ప్రముఖ కవి, జాతీయస్థాయి రంగస్థలం దర్శకుడు శ్రీనివాస్ దెంచనాల ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన థియేటర్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. గత 42 సంవత్సరాలుగా ఆధునిక నాటకాలను తెలుగులో ‘జనపదం‘ పేరుతో ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికీ ఎన్నో పాఠశాలల్లో వేలమంది విద్యార్థులకు భావోద్వేగ ప్రదర్శన, దేహాన్ని సృజనాత్మకంగా వాడుకోవడం, కంఠ విన్యాసాలు, నటీనటుల ఊహాశక్తిని పెంచుకోవడం, కథ చెప్పడం మొదలైన కళల్లో తాను శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించారు. సమాజంలోని హింస, దోపిడీ, అసమానతలు అంతమై ఒకరినొకరు అభిమానించుకునేలా పిల్లల్ని తీర్చిదిద్దాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా పాఠశాలల్లో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మండల విద్యాధికారి ఎలికట్ట గురువారావు అధ్యక్షత వహించారు. ప్రముఖ కవయిత్రి శివజ్యోతి సమన్వయకర్తగా వ్యవహరించారు. 8, 9 తరగతులకు చెందిన విద్యార్థులు వర్క్ షాప్ లో పాల్గొన్నారు..

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### పేదల సంక్షేమమే లక్ష్యం: పద్మారావు గౌడ్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 1: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు ప్రయోజనం కలిగించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం సితాఫలమండీ క్యాంపు కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైద్య ఖర్చులు పెరిగిన ఈ సమయంలో సీఎం సహాయ నిధి ద్వారా అనేక మంది పేదలకు ఆర్థిక ఊరట లభిస్తోందని పేర్కొన్నారు. దళారీల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఈ నిధులు అందిస్తున్నామని, లబ్దిదారులు ఎవరికి లంచాలు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత, బీఆర్ఎస్ యువ నాయకుడు రామేశ్వర్ గౌడ్, జింకల మల్లేష్, సమన్వయకర్త రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 38 మంది లబ్ధిదారులకు రూ. 17 లక్షల మేర సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయగా, ముగ్గురు రోగులకు రూ. 6 లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాలను పద్మారావు గౌడ్ పంపిణీ చేశారు. కాగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, ఆయన కుమారుడు రామేశ్వర్ గౌడ్ వేరువేరుగా జింకల మల్లేష్ చేతులమీదుగా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# మక్కల కొనుగోళ్లకు మోక్షమెప్పుడో?

### కొనుగోళ్లలో తీవ్ర జాప్యం

### ఆకాలా వర్షాలతో ఆందోళనలో అన్నదాతలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 1



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కలను విక్రయించడానికి వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే కొనే వారు కరువయ్యారు. ఇటీవల సర్కార్ మక్కల కొనుగోళ్లు ప్రారంభిస్తుందనే సమాచారంతో రైతులు మక్కలను శుద్ధి చేసి కేంద్రాలకు తీసుకువచ్చారు. కేంద్రాల్లో ధాన్యం పోసి వారం రోజులైనా కొనుగోలు చేయడం లేదు. మరో పక్క అకాల వర్షాలతో నిత్యం భయం భయంతో గడుపుతు న్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణంలో ఇటీవల తలపెట్టిన ధర్నాను సైతం ప్రభుత్వం కేంద్రాలు ప్రారంభిస్తుందనే సమాచారం రావడంతో విరమింపజే సుకున్నారు. మార్చి నెల ముగిసి ఏప్రిల్ వచ్చింది ఇప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేస్తుండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మక్కలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

జిల్లా వ్యాప్తంగా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రాష్ట్ర, జిల్లాస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఉన్నతాధికారుల నుంచి స్పష్ట మైన ఆదేశాలు రాగానే మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.

**-జిల్లా మార్కెఫెడ్ డీఎం**

### చాలా ఇబ్బందులు పడుతున్నం

తాము పండించిన మక్కలను మార్కెట్లో అమ్ముకోవడానికి ప్రతి సంవత్సరం ఇబ్బందులు పడుతున్నం. తనకున్న మూడెకరాల్లో మక్క సాగు చేశా. సర్కార్ మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్న సమాచారంతో మక్కలు పట్టించి, శుద్ధి చేసి వారం రోజులకు పైగా గడిచింది. అకాల వర్షాలు వస్తుండడంతో ఎప్పుడు వర్షం కురుస్తుందోనన్న భయంతో ప్రతి రోజూ ధాన్యంపై టార్పాలిన్లు కప్పుతున్నశీ

**-చింతలపెల్లి రాజేశ్వర్ రెడ్డి రైతు (కిష్టంపేట )**

రైతులను పట్టించుకోకపోవడం సరికాదు

రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే, ఆ పంటను అమ్ముకోవడానికి ప్రతి సారి ఇదే ఇబ్బంది. రైతులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రెండు, మూడు రోజుల్లో కేంద్రా లను ఏర్పాటు చేయని పక్షంలో రైతు లతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం. గతేడాది మక్కల డబ్బుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరిగింది. ఈసారి త్వరగా అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

**-కాసారం భూమారెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు**



# చికెన్ విక్రయాల్లో తమ మార్జిన్ పెంచాలని ధర్నా

### ...తెలంగాణ రాష్ట్ర రిటైలర్ చికెన్ షాప్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 1 : చికెన్ విక్రయాల్లో తమ మార్జిన్ (లాభం) పెంచాలి అని తెలంగాణ రాష్ట్ర రిటైలర్ చికెన్ షాప్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రిటైలర్ చికెన్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్లో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కు మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ. కార్పొరేట్ వ్యవస్థ వలన రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాప్స్ నడిపేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలను కట్టడి చేసి ప్రభుత్వమే చికెన్ ధరలను నిర్ణయించాలని వ్యాపారస్తుల మార్జిన్ పెంచాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రిటైలర్ చికెన్ షాప్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజు మాట్లాడుతూ. గత కొన్నేళ్లుగా పౌల్ట్రీ యజమానులు రిటైల్ దుకాణాలకు కిలో మీద 26 మార్జిన్ ఇచ్చేవారన్నారు దానిని పెంచకపోగా ఇటీవల ఏకంగా 16కి తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తమను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టే నిర్ణయమన్నారు. మార్జిన్ను కిలోకు రూ. 36 కి పెంచాలని, అప్పటి వరకు దుకాణాలు తెరిచేది లేదని స్పష్టం చేశారు. షాప్ కిరాయి, నిర్వహణ ఖర్చులు, పనిచేసే బాయ్స్ జీతాల ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినందున కంపెనీలు ఇచ్చే మార్జిన్ ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన... గత కొంతకాలంగా మార్జిన్ పెంచాలని అడుగుతున్న కంపెనీలు పట్టించుకోవడం లేదని దీనితో చేసేదేం లేక షాపులు క్లోజ్ చేసి ధర్నా చేస్తున్నామన్నారు.



కార్పోరేట్ వ్యవస్థ నుంచి రిటైలర్ వ్యవస్థను మార్చి ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రభుత్వము చికెన్ ధరలను నిర్ణయిస్తే ప్రజలకు అనుకూలమైన రేటుకే చికెన్ లభిస్తుందని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో తేలంగాణ రాష్ట్ర రిటైలర్ చికెన్ షాప్స్ అసోసియేషన్ నాయకులు వరుణ్ యాదవ్, శేఖర్ గౌడ్, నాగరాజు, వి. కిరణ్, విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తాడూరు పరమేష్ ప్రమాణస్వీకారం..




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 01

చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎన్నికల అధికారులు చెన్నూరి రాధా కిషన్ రావు, కానుగుల వెంకటయ్య అధ్యక్షతన నూతన పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తాడూరు పరమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో చౌటుప్పల్ మండలం లోని మరో అడిషనల్ కోర్టు మరియు సబ్ కోర్టు అదేవిధంగా కోర్టులకు కావలసిన శాశ్వత భవన నిర్మాణం కొరకు నూతన పాలకవర్గం కృషి చేస్తుందని అదేవిధంగా అడ్వకేట్ ఫెటర్నిటీ కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పిట్టల బిక్షమయ్య, సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ, లైబ్రరీ సెక్రెటరీగా నర్రి స్వామి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దేశ గోని శ్రీశైలం , మహిళ ప్రతినిధి నకరికంటి జ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి. ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్, ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యశీ వెంకటాచలం ప్రమాణ స్వీకారం గావించబడినది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ఉడుగు శ్రీనివాస్, ఎలమోని శ్రీనివాస్, ఎన్నికల అధికారులు సిహెచ్ రాధాకృష్ణ రావు, కానుగు వెంకటయ్య, న్యాయవాదులు రాపోలు వేణు, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, జెల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, దాచేపల్లి చంద్రబాబు, బొంగు గోపాల్, రిక్కల సుధాకర్ రెడ్డి, కట్టెల లింగస్వామి, అవ్వారు చేతన్, పాల పరమేష్, సిహెచ్, జంగయ్య, జే, శ్రీశైలం, భరత్ కుమార్, అయితేగొని శ్రీకాంత్, మల్లికార్జున్, విజయ్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## విధులు సక్రమంగా నిర్వర్తించని వైద్యులపై చర్యలు తీసుకోవాలి.

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 01

చౌటుప్పల్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు సక్రమంగా నిర్వర్తించని వైద్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. నేడు డి సి హెచ్ ఎస్, యాదాద్రి భువనగిరి కి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే ప్రసూతి పేషెంట్లను ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయకుండా వారు సొంతంగా నిర్వహిస్తున్నటువంటి ఆసుపత్రికి వచ్చి వైద్యం తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అయితే సరైన పరికరాలు ఉండవని ఇక్కడికి వచ్చే పేషెంట్లకు సూచిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారంతా బడుగు,బలహీన వర్గాలకు సంబంధించిన కుటుంబాల వారే వస్తారని, ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు చెల్లించలేకనే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, అలాంటప్పుడు ఇక్కడే వైద్యం చేసినటువంటి డాక్టర్లు తమ వ్యాపారం కోసం సొంత ఆసుపత్రికి పంపడం సరైన పద్ధతి కాదని అలాంటి వైద్యులపై చర్యలు తీసుకొని వారిని ఇక్కడి నుండి బదిలీ చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వైద్యులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, దాసరి యాదయ్య, దాసరి మనోహర్ పాల్గొన్నారు..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామసభలు విజయవంతం చేయాలి..

### చౌటుప్పల్ మున్సిపాలిటీ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి...




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 01

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో గురువారం ఉదయం 10 గంటలకు "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అన్ని వార్డు లో సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కార్యాలయం పత్రిక ప్రకటన లో అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ వార్డు సభల్లో ప్రజలకు సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలతో పాటు త్వరలో ప్రవేశపెట్టబోయే కొత్త పథకాల గురించి వివరించబడుతుంది. అదేవిధంగా ప్రతి వార్డులోని స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశాలు సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చౌటుప్పల్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు వార్డుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి కోరారు



## జాతీయస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనాలని కార్తీక్ సాగరకు ఆర్థిక సహాయం అందించిన

### రాయిదుర్గం బిసి యువజన తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ ముదిరాజ్

తెలంగాణ వార్త మిర్రర్ ప్రతినిధి

బాక్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం తెలుసుకున్న కార్తీక్ సాగర్ కు10,000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కిరణ్ ముదిరాజ్ రాయిదుర్గం అధ్యక్షులు బాలరాజ్ సగర గారికి ఫోన్ చేసి అబ్బాయి ని పిలిపించి శాలువాతో సత్కారించి 10000/ పది వెయ్యిలు ఆర్థిక సహాయం చేసారు. ఇక ముందు ఏమి కావాలన్న నేను సహాయం చేస్తానని మాట ఇచ్చారు ఈ కార్యక్రమం లో రాయిదుర్గం ప్రధాన కార్యదర్శి రవీందర్ సగర, కోశాధికారి యాదగిరి సగర, పాల్గొన్నారు

## గ్యాస్ లీక్ అవుతుందనే డౌట్ ఉందా?

## అయితే ఈ చిన్న ట్రిక్స్‌తో ఈజీగా తెలుసుకోండి!

ఇళ్లలో గ్యాస్ లీకేజీ ప్రమాదాలపై అవగాహన అత్యవసరం. లీకేజీని త్వరగా గుర్తించడం (వాసన, హిస్సింగ్ సౌండ్), వెంటనే స్టౌవ్ ఆఫ్ చేయడం, స్విచ్‌లు ఆన్ చేయకుండా కిటికీలు తెరవడం ముఖ్యం. సబ్బు నీటి పరీక్షతో లీకేజీని నిర్ధారించవచ్చు. రెగ్యులర్ తనిఖీలు, పాత పైపుల మార్పిడితో ప్రమాదాలను నివారించి కుటుంబ భద్రతను కాపాడవచ్చు. గ్యాస్ లీక్ అవుతుందనే డౌట్ ఉందా? అయితే ఈ చిన్న ట్రిక్స్‌తో ఈజీగా తెలుసుకోండి! పెరుగుతున్న నేపథ్యంలో గ్యాస్ లీకేజీ ప్రమాదాలపై అవగాహన అత్యంత అవసరం. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉండటంతో, లీకేజీని ముందుగానే గుర్తించడం, తక్షణ చర్యలు తీసుకోవడం ప్రాణ రక్షణకు కీలకంగా మారింది. గ్యాస్ లీకేజీని గుర్తించడానికి కొన్ని సాధారణ లక్షణాలు ఉంటాయి. ముఖ్యంగా గ్యాస్ వాసన బలంగా అనిపించడం మొదటి హెచ్చరికగా పరిగణించాలి. అదనంగా సిలిండర్ లేదా పైప్ చుట్టూ హిస్సింగ్ శబ్దం వినిపించడం, స్టౌవ్ వెలిగించేటప్పుడు మంట అసాధారణంగా ఉండటం వంటి సూచనలు కూడా లీకేజీకి సంకేతాలుగా ఉంటాయి. ఈ లక్షణాలు గమనించిన వెంటనే అప్రమత్తంగా ఉండటం అవసరం. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని చిన్న జాగ్రత్తలు ప్రాణాలను కాపాడగలవు. గ్యాస్ వాసన వచ్చినప్పుడు వెంటనే స్టౌవ్, సిలిండర్ వాల్వ్‌ను ఆఫ్ చేయాలి. ఎలక్ట్రిక్ స్విచ్‌లు ఆన్ లేదా ఆఫ్ చేయకుండా ఉండటం అత్యంత ముఖ్యం, ఎందుకంటే చిన్న స్పార్క్ కూడా అగ్ని ప్రమాదానికి కారణమవుతుంది. కిటికీలు, తలుపులు తెరిచి గాలి ప్రసరణను పెంచడం ద్వారా గ్యాస్ బయటకు వెళ్లేలా చూడాలి. గ్యాస్ లీకేజీని గుర్తించడానికి సబ్బు నీటితో పరీక్ష చేయడం ఒక సులభమైన పద్ధతి. పైప్ లేదా జాయింట్‌లపై సబ్బు నీటిని రాస్తే బుడగలు వస్తే, అక్కడ లీకేజీ ఉన్నట్లు అర్థం. ఈ సమయంలో మాచిస్ లేదా లైటర్ వాడకూడదు. నిరంతరం గ్యాస్ పైపులు, రెగ్యులేటర్‌ను పరిశీలించడం, పాత లేదా దెబ్బతిన్న పైపులను మార్చడం వంటి చర్యలు కూడా ప్రమాదాలను తగ్గిస్తాయి.